# టూర్ ది హెరిటేజ్ సైక్లిస్టులకు ఘన స్వాగతం



సైక్లిస్టులకు స్వాగతం పలుకుతున్న నారాయణ కళాశాల అధ్యాపకులు

**విశాలాంధ్ర - గూడూరు** : అక్టోబర్ 17న అమరావతి నుండి రెండు వేల కిలోమీటర్ల దూరం 20 రోజులలో కవర్ చేసేందుకు ప్రయాణం మొదలు పెట్టిన 'టూర్ ది హెరిటేజ్' స్కెక్లిస్టులకు గూడూరు నారాయణ కళాశాల అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఉదయం గూడూరు మీదుగా తిరుపతికి వెళుతున్న సందర్భంగా నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఉదయం ఎనిమిది గంటలకు సైక్లిస్టులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రెండువేల కిటోమీటర్ల మేర సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకరంగ స్థలాలను ప్రపంచ చిత్రపటంలోకి తీసుకు వెళ్లడమే లక్ష్యమన్నారు. ఈ బృందానికి కళాశాల యాజమాన్యం అల్పాహారం ఏర్పాటుచేసింది. అనంతరం నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు 'టూర్ డి హెరిటేజ' బృందానికి మద్దతు పలుకుతూ, ప్రేరణ కల్పించేందుకు వీరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు గూడూరు నుండి చిల్లకూరు పోలీస్ స్టేషన్ వరకు 5 కిలోమీటర్లు వారితో ప్రయాణం చేశారు.

# సైకిల్ యాత్రికులకు స్వాగతం



సైకిల్ యాత్రికులకు స్వాగతం పలుకుతున్న నారాయణ కళాశాల సిబ్బంది

**గూడూరు(క్రైం), నవంబరు 20:** సైకిల్ యాత్రికులకు మంగళవారం జాతీయ రహదారిపై నారాయణ కళాశాల సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అక్టోబరు 17న సైకిల్ బృందం 2వేల కిలోమీటర్లు ప్రయాణించేందుకు టూర్‌డీ హేరిటెజ్ సైకిల్ యాత్రను ప్రారంభించారన్నారు. తిరుపతికి వెళుతున్న సందర్భంగా వారికి స్వాగతం పలికామన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, రాష్ట్రంలోని పర్యాటక రంగ స్థలాలను ప్రపంచ చిత్రపటంలోకి తీసుకువెళ్లడం ఈ యాత్ర ఉద్ధేశమన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 21 November 2018
andhrajyothy.epaper-origin.readwhere.cor

# సైక్లిస్టులకు ఘన స్వాగతం

**గూడూరుగ్రామీణం,న్యూస్‌టుడే:** పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 2వేలు కి.మీ 20 రోజుల్లో ప్రయాణించేలా అమరావతి నుంచి తిరుపతికి వెళ్తున్న టూర్ డి హెరిటేజ్ సైక్లిస్టులకు నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు మద్దతు తెలిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ పరమేశ్వరరావు మంగళవారం తెలిపారు. సైక్లిస్టులు కళాశాలలో అల్పాహారం చేసి, విద్యార్థులో ముచ్చటించారని తెలిపారు. పర్యాటకరంగాన్ని ప్రపంచ పటంలోకి తీసుకెళ్లేందుకు వారు యాత్ర చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.




స్వాగతం పలుకుతున్న నారాయణ కళాశాల ప్రతినిధులు

# గూడూరుకు చేరిన సైకిల్‌యాత్ర



**సైకిల్‌యాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న నారాయణ కళాశాల అధ్యాపకులు**

గూడూరు: 20 రోజుల్లో 2వేల కిలోమీటర్ల యాత్ర పూర్తి చేయాలనే లక్ష్యంతో అక్టోబరు 17న రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రారంభమైన టూర్ డీ హెరిటేజ్ సైకిల్ యాత్ర మంగళవారం గూడూరుకు చేరుకుంది. గూడూరు మీదుగా ఈ యాత్ర తిరుపతికి వెళుతుండగా మంగళవారం నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సైకిల్ యాత్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకరంగం అభివృద్ధి చేయడమేనని, ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ స్థలాలను ప్రపంచ చిత్రపటంలోకి తీసుకెళ్లాలని ఈ యాత్రను చేపట్టినట్లు బృంద సభ్యులు తెలిపారు. నారాయణ కళాశాల్లో అల్పాహారం అనంతరం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు యాత్ర బృందానికి ప్రేరణగా కళాశాల నుంచి చిల్లకూరు పోలీసు స్టేషన్ వరకు యాత్రగా వెళ్లారు.

సాక్షి Wed, 21 November 2018
epaper.sakshi.com/c/34204834